లంబోదరా..నమోస్తుతే

● గణనాథులకు పూజలు చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ● మండపాల వద్ద అన్నదానాలు

బడంగ్‌పేట 1వ డివిజన్‌లో వినాయకునికి పూజలు చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

బడంగ్‌పేట 5వ డివిజన్‌లో గణనాథునికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పూజలు

బడంగ్‌పేట : బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 1, 5,6,7 డివిజన్లలోఏర్పాటు చేసిన గణనాథులకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే పి.సబితాఇంద్రారెడ్డి పూజలు చేశారు. వినాయక ఉత్సవ సమితి సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు. మండపాలను సందర్శించి కాలనీ వాసుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చిన్న పిల్లలను ఆప్యాయంగా పలుకరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గణనాథుని కృపతో మహేశ్వరం నియోజక వర్గంలోని ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు బోయపల్లి దీపిక శేఖర్ రెడ్డి, పెద్ద బావి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ గుర్రం సాయి కిరన్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.

సైదాబాద్ : లక్ష్మీ నగర్ కాలనీలోని వినాయక మండపం వద్ద గణపయ్యకు హారతి ఇస్తున్న కాలనీ మహిళలు

బడంగ్‌పేట : బాలాపూర్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, లడ్డును అందజేస్తున్న ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కళ్లెం నిరంజన్ రెడ్డి

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏకాదశ కోటి పుష్పార్చన, అష్టోత్తర శత కలశాభిషేక పూజలో పాల్గొన్న అధ్యక్షుడు పొద్దటూరి రవీందర్, ప్రధాన కార్యదర్శి రాముని రామనాథం, ఉత్సవ కమిటీ చైర్మన్ పూరె లక్ష్మణ్ - మలక్‌పేట

దిల్‌సుఖ్ నగర్‌లోని హైదరాబాద్ – రంగారెడ్డి జిల్లాల రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ వినాయక మండపంలో నిర్వహించిన అష్టోత్తర శత కలశాభిషేక పూజ కలశాన్ని దక్కించుకున్న సిద్ది వినాయక మిల్లు పార్టనర్స్ - మలక్‌పేట

రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజకు హాజరైన ఇబ్రాహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు అమరవాది లక్ష్మీనారాయణ, పొద్దటూరి రవీందర్, రాముని రామనాథం, పూరె లక్ష్మణ్, ఆమేటి శ్రీనివాస్ - మలక్‌పేట

సైదాబాద్ : ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలో వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ యాకుత్‌పురా నియోజకవర్గం ఇన్‌చార్జి సామ సుందర్ రెడ్డి, ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు మెట్టు భాస్కర్ రెడ్డి, కార్తిక్, శివ







హయత్‌నగర్ సూర్యనగర్ కాలనీ రోడ్ నం.11లో గణేశ్ వేడుకల్లో మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు. లడ్డును వేలం పాటలో రూ.2,00,116 లకు గడ్డం రామాంజీ రెడ్డి దక్కించుకున్నారు. కమిటీ అధ్యక్షుడు ఎం.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సంతోష్‌రెడ్డి, సభ్యులు ఇంద్రారెడ్డి, వెంకటేశ్, సత్యనారాయణ, రాంరెడ్డి, సీతారాంరెడ్డి, రంగారెడ్డి, గజ్జి నాగరాజు యాదవ్, పి. పురుషోత్తం రెడ్డి పాల్గొన్నారు. - హయత్ నగర్

సైదాబాద్‌లో త్రిముఖ విఘ్నేశ్వర మండపం వద్ద భక్తులకు అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఎల్బీనగర్ : మోహన్‌నగర్ కమర్షియల్ ట్యాక్స్ కాలనీ శివపుత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ..



మన్సూరాబాద్ : గణేశ్ ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త

మన్సూరాబాద్ :సహారాస్టేట్స్ కాలనీలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

గడ్డిఅన్నారం తిరుమల నగర్‌లో కురుమ యూత్ అసోసియేషన్ యాద శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని పూజల్లో పాల్గొన్న బిగ్‌బాస్ విన్నర్ పల్లవీ ప్రశాంత్

పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ పవన్‌కుమార్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాశ్‌గౌడ్ – ఎల్బీనగర్

చంపాపేట : కర్మన్‌ఘాట్ దుర్గానగర్ కాలనీలో కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ వంగమధుసూదన్‌రెడ్డి

‘ పేదలకు వైద్యవిద్య అందని ద్రాక్షగా మారింది’

జీవో నం.33ని రద్దుచేయాలని ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాంనర్సింహ గౌడ్, బీఆర్ఎస్వీ నాయకులు

బడంగ్‌పేట, సెప్టెంబర్ 15 : పేద విద్యార్థులకు వైద్యవిద్య అందని ద్రాక్షగానే మిగిలిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు వీరమళ రామ్‌నర్సింహగౌడ్ ఆరోపించారు. ఆదివారం వైద్య విద్యను స్థానికత నిర్ణయించడానికి జీవో నం.33ని రద్దు చేయాలని బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో చేపట్టిన మంత్రుల ఇండ్ల ముట్టడి కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. మహేశ్వరం నియోజకవర్గం నుంచి విద్యార్థులు మంత్రుల నివాసాల ముట్టడి కార్యక్రమానికి రాంనర్సింహగౌడ్ ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. తెలంగాణ భవన్ నుంచి వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ప్రైవేట్ మెడికల్ కళాశాలలు, డ్రీమ్ యూనివర్సిటీ హోదాలకు దరఖాస్తులు చేసుకోవడం జరుగుతుందన్నారు. 50 శాతం కన్వీనర్ కోటా సీట్లు కేటాయించుకోవడంతో విద్యార్థులు నష్ట పోతున్నారన్నారు. జీవో నం. 33ను కొనసాగించాలని ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, పిటీషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. పక్క రాష్ట్రాల్లో కౌన్సిలింగ్ చేస్తూ అడ్మిషన్లు అవుతుంటే ఇక్కడ అతిగతి లేదన్నారు. కార్యక్రమంలో పోతుల రమేశ్ గౌడ్, కొంపల్లి సురేశ్, నరేశ్, సాయికుమార్ వంశీ, సందీప్, సురేశ్, మల్లేశ్, వరుణ్, రమేశ్, ప్రేమ్ పాల్గొన్నారు.

వైశ్యవికాస వేదిక గురు పూజోత్సవం

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైశ్యవికాస వేదిక ఆధ్వర్యంలో గురు పూజోత్సవం 2024 కార్యక్రమాన్ని ఆదివారం చంపాపేట డివిజన్ పరిధిలోని కర్మన్‌ఘాట్ లక్ష్మి కన్వెన్షన్ హాల్లో నిర్వహించారు. వైశ్య వికాస వేదిక ఫౌండర్ వీ–3 న్యూస్ చానల్, విశ్వంభర దినపత్రిక అధినేత డాక్టర్ కాచం సత్యనారాయణ గుప్త అధ్యక్షతన 200 మంది వైశ్య ఉపాధ్యాయులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ కోదండరాం విచ్చేసి ఉపాధ్యాయులను సన్మానించి, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యనారాయణను అభినందించారు. - చంపాపేట

కరోనా సమయంలో వేలాది కుటుంబాలకు స్వయంఉపాధి కల్పించిన సామాజిక కార్యకర్త దోసపాటి రామ, ప్రాజెక్ట్ ప్రిషా కో – ఆర్డినేటర్ యశస్విని జొన్నలగడ్డకు జీపీ సోషల్ ఇంపాక్ట్ అవార్డు లభించింది. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద జేసీఐ ఇండియా సభ్యులు జేసీ చందా, జేసీ అరవింద్ అవార్డును వారికి అందజేశారు. - మన్సూరాబాద్

మహ్మద్ ప్రవక్త జీవితం మానవాళికి ఆదర్శం

సీరత్ ఎక్స్‌పో– 2024ను ప్రారంభించి స్టాళ్లను పరిశీలిస్తున్న మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, సెప్టెంబర్ 15 : మహ్మద్ ప్రవక్త జీవితం మానవాళికి ఆదర్శప్రాయమని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ బలాల అన్నారు. ఆదివారం మిలాద్ ఉన్ నబీ పక్షోత్సవాలను పురస్కరించుకుని ఆదివారం సైదాబాద్ జాకీర్ హుస్సేన్ కాలనీలోని మహారాజా ఫంక్షన్‌లో జమాతే ఇస్లామీ హింద్ మలక్‌పేట శాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ‘ సీరత్ ఎక్స్‌పో – 2024 ’ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రవక్త చేసిన బోధనలు, జీవితంలోని చారిత్మాతక ఘట్టాలతో కూడిన ఎక్స్‌పో ప్రదర్శన తిలకించారు. యువత సరైన దారిలో నడవాలంటే ప్రవక్త బోధనలు శిరోధార్యమన్నారు. ప్రస్తుతం మనిషిలో ఉన్న నేర ప్రవృత్తిని ప్రవక్త బోధనలతోనే దూరం చేయడం సాధ్యమని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు. జమాతే ఇస్లామీ హింద్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజహరుద్దీన్ మాట్లాడుతూ.. ప్రవక్త ప్రతిపాదించిన దేవుని ఏకత్వ భావన, మానవులంతా ఒక్కటే అన్న బోధన మానవుల మధ్య ఐక్యతను పెంపొందిస్తుందన్నారు. జమాతే ఇస్లామీ హింద్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ ముబిష్నిర్ మాట్లాడుతూ.. ప్రవక్తలు, రుషుల బోధనలతోనే సమాజంలో శాంతి నెలకొల్పడానికి అవకాశముందన్నారు. జమాతే ఇస్లామీ హింద్ మలక్‌పేట శాఖ అధ్యక్షులు ముజీబుల్ అలా మాట్లాడుతూ యువత ప్రవక్త సూచనలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. 33 పాఠశాలలకు చెందిన 1వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఆరు వేలకు పైగా విద్యార్థులు పాల్గొనగా, వ్యాసరచన, క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ఎమ్మెల్యే బలాల బహుమతులను అందజేశారు. ఎక్స్‌పోను తిలకించటానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారని నిర్వాహకులు తెలిపారు.

ప్రదర్శనను తిలకిస్తున్న మహిళలు

నిమజ్జనం ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

కందుకూరు, సెప్టెంబర్ 15 : గణేశ్ నిమజ్జనాలను ప్రశాంతంగా జరుపుకోవాలని కందుకూరు సీఐ సీతారామ్ తెలిపారు. వివిధ గ్రామాల్లో గణేశ్ మండలపాలను సందర్శించిన అనంతరం కొత్తగూడలో గణేశ్ మండపంలో పూజలు చేశారు. పోలీస్ శాఖ బందోబస్తు ఏర్పాట్లను చేస్తుంద, ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనుమాన వ్యక్తులపై పోలీసులకు సమాచారం ఇవ్వాలని, డీజేలకు అనుమతి లేదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాద మల్లారెడ్డి, మాజీ డైరెక్టర్ సామ ప్రకాశ్‌రెడ్డి, చైర్మన్ సాద నాగేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బొక్క సంజీవరెడ్డి, సౌడపు శేఖర్‌గౌడ్, సామ పాండురంగారెడ్డి, బీఆర్ఎస్ మండల సోషల్ మీడియా కన్వీనరు బొక్క దీక్షిత్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, దయాకర్‌రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ బొక్క సత్యనారాయణరెడ్డి, ఎస్సైదులు, బొక్క దామోదర్‌రెడ్డి, బొక్క నరేందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, వెంకటేశ్ గౌడ్, బొక్క బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

కొత్తగూడలో పూజలు నిర్వహిస్తున్న సీఐ సీతారామ్

పూజలు అందుకుంటున్న గణనాథులు

లేమూరులో హనుమాన్ ఆలయం వద్ద వినాయకునికి మండపం వద్ద నిర్వాహకులు హోమం అనంతరం అన్నప్రసాద పంపిణీ చేశారు. మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు. కొత్తగూడలో జరిగిన రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు బొక్క నర్సింహరెడ్డి, పొద్దుటూరి ఆనంద్‌గుప్త పూజలు చేశారు. మాజీ ఉప సర్పంచ్ సురుసాని కొండల్‌రెడ్డి, మాజీ సర్పంచ్‌లు కొండారెడ్డి, గణేశ్, ఢిల్లీ బాలకృష్ణ, ఆకాశ్ రెడ్డి, భరత్ రెడ్డి, సాత్విక్ రెడ్డి, బాషా,అనీల్, వంశీ, కాశంశెట్టి నవీన్ కుమార్, వరుణ్ పూజలు చేశారు. - కందుకూరు

సహారాస్టేట్స్ కాలనీలో బాలగణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద పూజలు చేస్తున్న మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

అడహక్ కమిటీ ఆధ్వర్యంలో నెలకొల్పిన వినాయకుడిని దర్శించుకున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న మాజీ వార్డు కమిటీ సభ్యుడు, కమిటీ సభ్యుడు కన్నా మహేశ్



వాసవి కాలనీ వాసుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, ఉత్సవ కమిటీ చైర్మన్ చిలుక ఉపేందర్‌రెడ్డి, కాలనీ అధ్యక్షుడు గౌరీశెట్టి చంద్రశేఖర్‌గుప్తా – ఆర్కేపురం

సరోజినీనగర్ కాలనీ వినాయక మండపం వద్ద గణనాథుని దర్శించుకున్న మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, న్యాలకొండ శ్రీనివాస్‌రెడ్డి, గొడుగు శ్రీనివాస్ – ఆర్కేపురం

క్రీడలతో.. మానసిక ఉల్లాసం

మలక్‌పేట, సెప్టెంబర్ 15 : క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహదారుఢ్యానికి దోహదపడతాయని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాల అన్నారు. మూసారాంబాగ్‌లోని కృష్ణతులసీనగర్‌లో ఏర్పాటుచేసిన వుయ్ 8 ఎట్ ది రేట్ బాక్స్ క్రికెట్ పోటీలను ఆదివారం సాయంత్రం ఎమ్మెల్యే ప్రారంభించారు. క్రికెట్ ఆడి యువతలో ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బి.భాగ్యలక్ష్మి, నిర్వాహకులు నరేందర్, శ్యాంసుందర్‌రెడ్డి, దుర్గాప్రసాద్, రవీందర్, నాయకులు కొత్తకాపు రవీందర్‌రెడ్డి, సుభాష్ చందర్‌జీ, సహదేశ్ యాదవ్, తీగల అజిత్‌రెడ్డి, ఇలియాస్, రఘునందన్‌రెడ్డి, శశిధర్ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్ అన్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో తెలంగాణ యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో 11వ ఇంటర్ జిల్లా యోగాసన స్పోర్ట్స్ చాంపియన్ షిప్–2024 పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జగదీశ్వర్‌యాదవ్ హాజరుకాగా.. పోలీస్ శిక్షణ కేంద్రం సహాయ అధికారి సారంగపాణి, స్పోర్ట్స్ చంద్రారెడ్డి, రంగారెడ్డి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి రవికుమార్, నిర్వాహకులు మనోహర్ పాల్గొన్నారు. - ఆర్కేపురం

రేపు విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం

విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న సంఘం గౌరవ అధ్యక్షుడు రాగిఫణి సతీశ్ కుమార్

మన్సూరాబాద్, సెప్టెంబర్ 15: విశ్వకర్మ జయంతిని పురస్కరించుకుని 17న విశ్వకర్మ స్వర్ణకార సంఘం, హయత్‌నగర్ కమిటీ ఆధ్వర్యంలో మన్సూరాబాద్ డివిజన్ హయత్‌నగర్ పరిధి వినాయక్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం గౌరవ అధ్యక్షుడు రాగిఫణి సతీశ్ కుమార్ తెలిపారు. మన్సూరాబాద్, వినాయక్‌నగర్ కాలనీలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. మంగళవారం ఉదయం 8:30 గంటల నుంచి యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. కార్యక్రమంలో ముఖ్య సలహాదారుడు పెరికేటి నాగరాజు చారి, అధ్యక్షుడు కొండోజు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి కమ్మదనం సంతోష్ చారి, కోశాధికారి చెన్నోజు కేశవాచారి, యజ్ఞ మహోత్సవ కమిటీ అధ్యక్షుడు చేపూరి యాదగిరిచారి, ప్రధానకార్యదర్శి తుడిమిళ్ల ప్రవీణ్‌చారి పాల్గొన్నారు.

యోధుల పోరాటాల వల్లే తెలంగాణ విమోచన

కంటోన్మెంట్, సెప్టెంబర్ 15 : యోధుల పోరాటాల వల్లే తెలంగాణ విమోచన జరిగిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. విమోచన పోరాటాన్ని భావితరాలకు తెలిసేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వానికి సూచించారు. కేంద్ర ప్రసార, సమాచార మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17న నిర్వహించనున్న తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శనను బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్‌తో కలిసి ప్రారంభించారు. ఫొటో ప్రదర్శన మంగళవారం వరకు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి, బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, సుధాకర్‌రెడ్డి, నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.